# ప్రేమ కానుక

—బి. విద్యాసాగర్

ఆంజనేయులు లీలను ప్రేమించాడు ఇద్దరూ ఒకే ఆఫీసులో పనిచేస్తున్నారు. అతనులోయర్ డివిజన్ గుమాస్తా, ఆమెస్టెనొపిస్టు. అతను యేదోవిధంగా ఆమెతో మాట్లాడానికి అవకాశం కల్పించుకుని చొరవతీసుకుంటున్నాడు ఆఫీసుపని నెపంతో వెళ్ళి, కాసేపు ఆమెతో మాట్లాడి, బంట్రోతుచేత కాఫీ తెప్పించి, యిద్దరూ త్రాగుతున్నారు సాయంత్రంపూట యిద్దరూ కలసి షికారుకు వెళ్ళి, ఆ తర్వాత సినిమాకు వెళ్ళారు నాలుగుసార్లు, ఇదంతా కృష్ణారావు, ఆఫీసులో వున్న మిగతా గుమాస్తాలు గమనించారు. ప్రేమకలాపం రుగా, సాగుతున్నదే అనుకోసాగారు.

"ఇదంతా వన్ వే ట్రాఫిక్! ఆంజనేయులు లీను ప్రేమిస్తున్నాడు కానీ! ఆమె అతడిని ప్రేమించడం లేదు'' అన్నాడుఒకడు.

"కాదోయ్! ఆ అమ్మాయి కూడా యితనిని ప్రేమిస్తున్నదని నాఅనుమానం ఆమెకు కట్నం అక్కర లేకుండా పెళ్ళి చేసుకోవడానికి యిది మంచిఅవకాశం!"

"కట్నం లేకుండా పెళ్ళి చేసుకోవడానికి అతని తల్లిదండ్రులు ఒప్పుకుంటారా!"

ఆ అమ్మాయి సంపాదిస్తున్నదికదా! అదేకట్నం"

ఆంజనేయులను పెళ్ళి చేసుకోవడానికి ఆ అమ్మాయి వొప్పుకుంటుందా! ఇతను సార్థకనామధేయుడు! ఏమిచూసి అతనిని పెళ్ళిచేసుకుంటుంది.

అతనిని చేసుకోవాలనే అభిప్రాయం లేకపోతే, అతనితో చనువుగా యెందుకు తిరుగుతోంది-

కాలక్షేపానికి! ఉచితంగా కాఫీ' సినిమాలు కోసం చనువుగా మాట్లాడుతున్నదేమో!-

లేదోయి! ఆ అమ్మాయి కూడా ప్రేమిస్తున్నదని నా అనుమానం! కాఫీ అడగటంకోసం, సినిమాలు చూడటం కోసం యెవరూ ప్రేమి ంచదు

ఇలా ఆంజనేయులు, లీలను ప్రణయ కలాపం కథలుగా చెప్పుకో సాగారు ఆఫీసులో గుమాస్తాలు' కృష్ణారావు కూడా లీలను ప్రేమించాడు ఆంజనేయులు, లీలకలసి తిరగడం గమనించి తను ఆంజనేయులు క ం టే చాలా అందంగా వుంటాడు కనుక, తను చొరవతీసుకొని ఆమెతో చనువుగా వుంటే, లీలను తన వైపుకు తిప్పుకోవచ్చునవనే ధైర్యంతో, లీలతో చనువుగా తిరగటం ప్రారంభి ంచాడు. ఆమెను హోటల్ కి ..నిమాలకు తీసుకు వెళ్ళడం మొదలుపెట్టాడు ఇదిగ్రహించి, ఆంజనేయులు తనకు పోటీ గా కృష్ణారావు వస్తున్నందుకు బాధ పడ్డాడు. అసూయపడ్డాడు. ఆగ్రహించాడు.

(సశేషము)

---

# ప్రబంధకావ్యాల్లో ప్రతిభ

[17వ పుట నుండి]

బిందువులను గోటితో చిమ్ముతూ, తన సొదవెళ్ళబోసికొనినదట దా శ్రీమహాదేవి, భూదేవిస్థిని మన కండ్లకు కట్టినట్లు చెప్పి, రసంద్ధిని సాధించినాడు తెనాలి రామ కృష్ణుడు.

11) ప్రబంధమండలిగా గణుతికెక్కిన ఆంధ్ర మహాభారతాన్ని, మహాకవిత్వదీక్షావిధినొంది తెనిగించేన కవిబ్రహ్మ కవితాశిల్పమును పరామర్శించకముగించడం సముచితం కాజాలదు. రాయబారపు సమయమున శ్రీకృష్ణునితో దుర్యోధనుడు ఉక్కరి సురపతికైనను యొక్కము, నృపధర్మమూది, మునతరబడినన్ మిక్కిలి పేరునునిట, దివినక్కజముగ బెంపుబడియనగుట నుపేంద్రా! కృష్ణుని ఉపేంద్రా! అని సంబోధి చడంలోనున్న అంతరార్థమును గమనించవలె మేము ఇంద్రునికే తలవంచము. అటు వంటిది ఇంద్రుని తమ్ముడవు ఉపేంద్రడవగు నీవొకలెక్కా అని అన్యాపదేశంబుగా, మానధనుడగు దుర్యోనుడు. అంటున్నాడు.

12) ముఖేముఖే సరస్వతీ అన్నారు. తలదన్నిన వారొకరయితే తాటిదన్నినవారు ఇంకొకరు. అందులో కొందరు సరస్వతి మగరూపు ధరించిన విధము వారయితే, కొందరు వాణినారాణి యన్న ధీరులు. ఎందరో మహానుభావులు-అందరికీ వందనములు.

నమః కవిభ్యః

# ప్రేమ కానుక

—బి. విద్యాసాగర్

[ గతసంచిక తరువాయి ]

ఇక ఊరుకుంటే లాభంలేదని, కృష్ణారావు గుమ్ము విప్పడానికి పూనుకున్నాడు "మిస్టర్! మీ ధోరణి నాకేమి నచ్చలేదు. నేను లీలను ప్రేమిస్తున్నానని మీకు తెలుసుకదా! నాకు పోటీ రావడంలో మీ ఉద్దేశం యేమిటి" అన్నాడు

నేనుకూడా ఆమెను ప్రేమించాను దానికి మీ అనుమతి కావాలా! ప్రేమించే హక్కు నాకూ వుంది"

అదికాదు! నేను ప్రేమిస్తున్నానని తెలిసి, నాకు పోటీ యెందుకువచ్చారు! అది తప్పుకాదా!

తప్పేముంది! నేను కూడా బ్రహ్మచారినే! నాకూ ప్రేమించేహక్కువుంది ఆమెకు యిష్టంఅయితే, నేను పెళ్ళి చేసుకుందా మనుకుంటున్నాను.

ఆమె యిష్టపడాలికదా! అయినా లీల నన్ను వదిలేసి, మిమ్మల్ని యెలా పెళ్ళిచేసుకుంటుందో చూస్తాను అంటూ కోపంగా ఆంజనేయులు వెళ్ళిపోయాడు వీళ్ళ యిద్దరి మధ్య పోటీ రోజురోజుకి యెక్కువ అయింది. ఆంజనేయులు లేకుండా చూసి, కృష్ణారావు, లీను వెంటపెట్టుకుని సినిమాలకూ, షికార్లకూ వెళ్తున్నాడు. అలాగే కృష్ణారావు కన్నుకప్పి, ఆంజనేయులు లీలను తన వెంట తిప్పుకుంటున్నాడు. లీలకు యిది మంచిఅవకాశంగావుంది. ఉచితంగా సినిమాలు, కాఫీలు గిట్టుబాటు అవుతున్నాయి. ఇద్దరిలో యెవరో వొకరిని, కానీ కష్టం లేకుండా పెళ్ళిచేసుకుందామనుకుంది.

ఇద్దరినీ ప్రేమిస్తున్నట్లు నటిస్తున్నది. ఒకరిమీద మరొకరికి చాడీలు చెప్పి ద్వేషం పెంచుతున్నది వొకరు మాట్లాడితే, పోటీపడి యెవరో ఒకరు తనను పెళ్ళి చేసుకోవడానికి ముందుకు వస్తారని భావించింది. ఆమె ప్లాను సక్రమంగా పనిచేస్తున్నది. ఇద్దరూ ఆమెను పెళ్ళి చేసుకోవడానికి పోటీ పడుతున్నారు

ఒకరోజు లీల తన పుట్టినరోజు పండుగ 10 వ తారీఖు అని చెప్పింది. ఆ క్రిందటిరోజు ఆంజనేయులు ఆమె కోసం మంచిచీర కొన్నాడు కృష్ణారావు వొక రవికగుడ్డ, ఫేస్ పౌడర్ డబ్బా, స్నో కొన్నాడు ఇద్దరూ ఆరోజు (10 వ తేదీన) ఆఫీసుకు పేకట్లతో వచ్చారు సాయంత్రం ఆమె యింటికి వెళ్ళి తమ బహుమతి యిద్దామనుకున్నారు కృష్ణారావుకు వొక ఆలోచన వచ్చింది. ఆంజనేయులు తెచ్చిన పేకెట్ లాంటిది వొక పేకెట్ తయారుచేశాడు అందులో న్యూస్ పేపర్లు, పనికిరాని కాగితలు కుక్కాడు. ఆంజనేయులు సీటులో లేనప్పుడు చూసి, ఆ పేకెట్ అక్కడపెట్టి చీరవున్న పేకెట్ చేతిక్కించుకున్నాడు సాయంత్రం గబగబా వెళ్ళి లీలకు తన బహుమతిగా రెండు పేకెట్లు యిచ్చాడు. అందులో వున్న చీర, రవిక చూసి లీల సంతోషించింది. ఆంజనేయులు "కోతిముఖం" అని నవ్వింది మిమ్మల్ని పెళ్ళిచేసుకుంటానని కృష్ణారావుకు వాగ్దానంచేసింది. అతను వెళ్ళాక ఆంజనేయులు తన పేకెట్ తో వచ్చాడు. లీల తెరిచి చూస్తే న్యూస్ పేపర్లు వున్నాయి లీల గొల్లుమని నవ్వింది. ★


## NOTICE

IN THE COURT OF
IIIrd ADDL JUDGE
CITY CIVIL COURT
AT HYDERABAD

O. S. No. 120/72

Between:

Nitin Dye Cum Industries, Secunderabad.

—Plaintiff

And

Ahmadabad Dying and printing works represented by Proprietor Abdul Kareem.

-Defendant.

To

Mr. Abdul Kareem, Proprietor of Ahmadabad Dying and Printing works at premises No 20-4 200, Shali Banda, Asha Talkies, Chowke Ashpan, Hyderabad-2

This is to bring to the notice of the above mentioned Defendant that the above case is posted for the appearance of him in the above matter in the said court on 12-3-1973. at 11 A M. otherwise the matter will be disposed on merits in the absence of the Defendant after setting him exparte.

By order of the court

K. Subbarao
Advocate
Counsel for Plaintiff